18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 పేజీలు : 10

# ఒవైపు పనిభారం... మరోవైపు పథకాల లొల్లి

## సతమతమవుతున్న పంచాయతీ కార్యదర్శులు



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : ప్రత్యేక పాలనలో పంచాయతీ కార్య దర్శుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది. మిగతా 2లో

# రిజర్వేషన్‌లపై ఉత్కంఠ

- వికారాబాద్ మండలంలో ఎక్కడ చూసినా సర్పంచ్ ఎన్నికలపై చర్చ
- రిజర్వేషన్‌లపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావాహులు
- పలువురు తాజా మాజీ సర్పంచ్‌లు కూడా మరోసారి పోటీకి సై
- కేడర్‌ను పెంచుకుంటున్న అభ్యర్థులు
- ఈ నెల 15 తర్వాత నోటిఫికేషన్ వచ్చే అవకాశం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః వికారాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేసే ఆశావహులు ప్రభుత్వం ప్రకటించే రిజర్వేషన్ల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ పదవికి పోటీచేసే వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. అంతేకాకుండా కొన్ని గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు కూడా తమ కు అనుకూలంగా రిజర్వేషన్లు వస్తే మరోసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. మిగతా 3లో

# బీజేఎంసీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన




✓ మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌లు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి పని చేస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు అన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో హిమాయత్‌సాగర్ వద్ద వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ సుమారు రూ. 6.50 కోట్లతో నిర్మించిన మూడు మంచినీటి శుద్ధి యంత్రాల ప్రారంభం, పలు అభివృద్ధి కార్యక్రమాలను, కిస్మత్‌పూర్‌లో సుమారు రూ. 12.55 కోట్లతో నూతన ంగా ఏర్పాటు చేసిన కార్పోరేషన్ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మిగతా 2లో



# ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

## అబ్రహం లింకన్, బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09)ః విద్యార్థులు గట్టి నమ్మకం, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు అయ్యేలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థులకు సూచించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ప్రేరణ మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా 3లో

# కర్ణాటక జొన్నలే దిక్కు ...

- తెల్ల జొన్నలకు భలే డిమాండ్
- సాగు తగ్గింది... ధర పెరిగింది
- ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు మేతను అందచేయాలి



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(పిబ్రవరి 06): జిల్లాలోని పెద్దేముల్, తాండూరు, కోట పల్లి, బషీరాబాద్, బంట్వారంతో పాటు పలు మండలాల్లో తెల్ల జోన్న పంట దిగుబడి ఘణ నీయంగా పడిపోతుంది. ఉన్న పంటకు దిగుబడి రాక, భారీ వర్షాలకు పంటలు పాడవడంతో మార్కెట్లో జోన్నలకు భలే డిమాండ్ పెరుగు తుంది. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజక వర్గంకు కర్ణాటక రాష్ట్రం గుల్బర్గ, సేడం, చించోల్లి, కుంచారం సరిహద్దులో ఉండటంతో అక్కడ పండించిన తెల్ల జోన్న పంటను తీసుకోచ్చి వ్యాపారస్థులు ఇక్కడ విక్రయాలు చేస్తున్నారు. మిగతా 3లో

# ఓవైపు పనిభారం... మరోవైపు పథకాల లొల్లి

**మొదటిపేజీ తరువాయి...** అప్పులు చేసి గ్రామ పంచా యతీలలో పనులు నిర్వహిస్తే బిల్లులు రాక గోస పడు తుంటే ప్రభుత్వం అదనపు పనిభారాన్ని మోపుతూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యేలా చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలను ప్రగతి పథకంలోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. ఆ పథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నాయి. ఆ పథకాల అమలు భాద్యత పంచాయతీ కార్యదర్శులపై మోపడంతో రోజు రోజుకు పని భారం వారిపై పెరుగుతుంది.

రోజు వారి గ్రామపంచాయతీ పనులను యాప్‌లో ఎప్పటికప్పుడు చేర్చాల్సిన భాద్యత సైతం సెక్రటరీలపైనే ఉంది. గ్రామపంచాయతీ పాలకుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అంతా తామై గ్రామపంచాయతీలలో పాలనను ముందుకు నడిపిస్తున్నారు. గ్రామాల్లో ఉంయం చెత్త సేకరణకు ట్రాక్టర్ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి పనులకు కార్యదర్శులు సొంతంగా డబ్బులు ఖర్చు చేసే పరిస్థితి సైతం నెలకొంది. కానీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులపాలై కొంతమంది సెక్రటరీలు అవస్థలు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. గ్రామాల్లోని అన్ని పనుల్లో గ్రామపంచాయతీ సెక్రటరీలు కీలకపాత్ర పోషిస్తున్నారు. నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనుల్లో తలమునకలవుతున్నారు. ప్రతి రోజు ఉదయం సరైన సమయానికి జీపీఎస్ అప్లోడ్ చేయలేకపోతే ఉన్నత అధికారులు మెమోలు జారీ చేయడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భాలు సైతం ఉన్నాయి. గ్రామాల్లో నర్సరీల నిర్వహణ, చెత్త సేకరణ, తాగునీటి సరఫరా, వీధీదీపాలు, ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ, పల్లె ప్రకృతి వనాలు, వర్మి కంపోస్టు యార్డ్‌లు , జనన, మరణ, దృవీకరణ పత్రాల అందజేత, పన్నుల వసూళ్లు , ఫింఛన్ల పంపిణీ పర్యవేక్షణ వంటి పనులు నిత్యకృత్యంగా వారికి ఉంటాయి. దీంతో పాటు అదనంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు నిరంతరంగా దగ్గరగా ఉండే సెక్రటరీలకు ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, సర్వేకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చడం వంటివి అదనంగా అప్పజెప్పింది. ఈ బాధ్యతను సైతం వారు బాధ్యతాయుతంగా నిర్వహించారు. కానీ ఈ పథకాలలోకొంతమంది పేర్లు రాకపోవడంతో ప్రజలు గ్రామ సెక్రటరీలపై ఆగ్రహం వ్యక్తం చేసే పరిస్థితి సైతం నెలకొంది. కేవలం వారు అధికారులకు నివేదికను మాత్రమే తెలియజేసే వారన్న సంగతి లబ్దిదారులు గుర్తుంచుకోవాలి. లర్హత కలిగిన లబ్దిదారులు తమ పేరు రాకపోతే సెక్రటరీలకు దరఖాస్తులు సమర్పించాలని చెబుతున్న.. లిస్టులో పేరు లబ్దిదారులు సెక్రటరీల కారణంగానే ఇతను పేరు రాలేదని ఆరోపించడం కొంతమంది సెక్రటరీలను మానసిక వేదనకు గురిచేస్తుంది. దీనిపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి సెక్రటరీలపై అదనపు భారం పడకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

# సబితా ఇంద్రారెడ్డి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు వెయ్యండి సార్లు

- సంవత్సరాల తరబడి మౌలిక వసతులు లేక అవస్థలు
- పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం
- ఓట్లకే పరిమితమయ్యామంటున్నా కాలనీ ప్రజలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06):తెలంగాణ రాష్ట్రంలో నగర శివారు ప్రాంతాలు దిన దినాన ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి. కానీ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి, సబితా ఇంద్రారెడ్డి కాలనీలో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు నాన అవస్థలు పడుతున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, పెద్ద చెరువు కట్ట కింద ఉన్న సబితా ఇంద్రారెడ్డి కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న అక్కడ కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇప్పటికీ అనేక అవస్థలు పడుతున్నారు. కాలనీలో ప్రధాన రహదారులలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు లేకపోవడంతో కాలనీవాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. కాలనీలో వేల కుటుంబాలు నివసిస్తున్న ఇప్పటికీ అక్కడ కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలనీలో ప్రయాణం చేయాలంటే మట్టి రోడ్లలో గుంతలతో నరకయాతన పడవలసిన పరిస్థితి నెలకొంది. అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న తమను పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన చెందుతున్నారు. కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ముగిసింది, ప్రత్యేక అధికారులు కూడా వచ్చారు. కానీ మా కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు మాత్రం నిర్మించడం లేదని, తమ కాలనీని పట్టించుకోవాలని దీనంగా అధికారులను వేడుకుంటున్నారు. ఐదు సంవత్సరాలకు ఎన్నికలు జరిగినప్పుడు మాత్రం ఓట్లు అడగడానికి నాయకులు వస్తారే తప్ప, తమ కాలనీలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, కనీస వసతులు కల్పించడానికి ఏ ఒక్క నాయకుడు కృషి చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు సబితా ఇంద్రారెడ్డి కాలనీ సమస్యలను పట్టించుకోని, కనీస మౌలిక వసతులు కల్పించాలని అక్కడి ప్రజలు వేడుకుంటున్నారు.

## బీజేఎంసీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి...** సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల పక్షాన కష్టపడి పని చేస్తూ ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీప్ విప్ మహేందర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్‌లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ఆమనగల్లు మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 06): మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శ్రీనివాస్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేయించి కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుపుల జంగయ్య. గుర్రం కేశవులు. మండ్లీ రాములు, వస్పుల మానయ్య, దావ ధనంజయ, జగన్, రవీందర్ నాయక్, మల్లేష్ నాయక్, ఆనంద్, నర్సింహ్మా, పులికంటి మైసయ్య, ఫరీద్, అంజి, మహేష్, అలీం, నాసర్,ప్రసాద్, గుండ్రాతి కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌కు కాంగ్రెస్ నాయకుల సత్కారం



ఆమనగల్లు మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 06): ఆమనగల్లు మున్సిపాలిటి కమీషనర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్‌ను గురువారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, పద్మ నర్సింగ్ హోం అధినేత డాక్టర్ హేమ్‌లాల్‌లు కమీషనర్ శంకర్‌నాయక్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటి అభివృద్ధి చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు రాకుండ చూడాలని ఈ సందర్భంగా వారు కమీషనర్‌ను కోరారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన దుడ్డు ప్రణయ్, దుడ్డు ఆకాష్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉందని ఎన్‌ఎస్‌యూఐ నాయకులు దుడ్డు ప్రణయ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దుడ్డు ఆకాష్‌లు అన్నారు.ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు 9 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని ఎస్సీ కార్పోరేషన్‌చైర్మెన్ ప్రీతం నగరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా చొరవ చూపిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆన్ లైన్ గేమ్స్ ఆడొద్దు, బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**- గ్రామీణ యువతకు ఏసీబీ కేవీపీ రాజు సూచన**



యాచారం, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 6): ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగిస్తున్న ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ఆండ్రాయిడ్ ఫోన్లో వచ్చే చెడు వ్యసనాల ఆన్లైన్ గేమ్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా యువత ఆన్లైన్ గేమ్స్ కు ఎక్కువగా ఆకర్షితులై మోసపోతున్నారని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు అన్నారు. మండల పరిధిలోని తాటిపర్తి గ్రామంలో చెడు వ్యసనాలు, ఆన్లైన్ గేమ్స్ పట్ల ఏసీబీ ఆధ్వర్యంలో గ్రీన్ ఫార్మసిటీ పోలీసు సిబ్బంది ప్రజలకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఆన్లైన్ గేమ్స్ ఆశతో మొదలుపెట్టి, ఆస్తులన్నీ కరిగించేదాకా వ్యసనానికి గురి చేస్తారని, ఎంతోమంది యువత ఈ ఆన్లైన్ గేమ్స్ వల్ల ప్రాణాలు సైతం కోల్పోయారని, అలాంటి గేమ్స్ పట్ల ప్రజలు యువత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజలను మత్తుకు బానిసలుగా చేసి సొమ్ము చేసుకోవడం నేటి సమాజంలో జరుగుతుందని, మత్తు పానీయాలు,డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు ప్రజలను చెడు మార్గం వైపు నడిపిస్తాయని, యువత బంగారు భవిష్యత్తు వీటి అలవాట్ల వల్ల నాశనం అవుతుందని తెలిపారు. ఈ మాదక ద్రవ్యాల నివారణ కోసం బాధ్యతగా అందరూ నడుం బిగించాలని, అవగాహన పెంచుకొని చెడు మార్గాల వైపు విద్యార్థులను, యువతను వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో పోలీసు వ్యవస్థ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఎస్సై తేజం రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేఎంసీ శివరామకృష్ణ దేవాలయంలో ఈ నెల 15 నుంచి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ శివరామకృష్ణ దేవాలయంలో ఈ నెల 15 నుంచి 17 వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ శివరామకృష్ణ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం స్వామిగౌడ్ మాట్లాడుతూ.. ఈ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మన్నె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

**మొదటిపేజీ తరువాయి...** పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలపై తర్ఫీదు, మనోధైర్యాన్ని, వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు సునీత మేరీ, మాధవాచారి, వేణుగోపాల్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రేరేపకులు (మోటివేటర్స్) కె.రామచంద్రుడు, కె .మాధవి, మహేందర్, ఉదయ్ కుమార్, గోపీనాథ్, రమేష్ లు తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్షలు అతి సమీపంలో ఉన్నందున సమయం వృధా చేయకుండా, ప్రతి సబ్జెక్టులో తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ప్రేరణ మరియు శిక్షణ తరగతుల్లో మోటివేటర్స్ సూచించిన మెలకువలను పాటిస్తూ అతి సులభతరంగా అర్థం చేసుకొని అన్ని ప్రశ్నలకు సమాధానాలు చేసే విధంగా విద్యార్థులకు విద్యార్థిని సన్నద్ధం కావాలనీ కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. చదువుకు పేద, ధనిక అనేది ఏది ఉండదని పట్టుదలతో ముందుకు వెళితే ఏదైనా సాధ్యపడుతుందని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుకున్న విద్యార్థులందరూ పేదరికం నుండి వచ్చిన వారు కాబట్టి చదువుతో మీ భవిష్యత్తును మార్చుకొని మీ తల్లిదండ్రులు గర్వించేలాగా మంచి గుర్తింపును తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.అతి పేద కుటుంబంలో జన్మించిన అబ్రహం లింకన్ ప్రపంచంలో అతిపెద్ద దేశమైన అమెరికాకు అధ్యక్షులుయ్యారని అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేదరికంతోపాటు సమాజంలో ఎంతో వివక్షతకు గురైనప్పటికీ తను లక్ష్య సాధన దిశగా పయనిస్తూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ ( స్టేషనరీ )అందించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, సహాయ సంక్షేమ అధికారులు ఉమాపతి, వీరానందం, శుక్రవర్ధన్ రెడ్డి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల కసరత్తు ప్రారంభం

## ★ మేడ్చల్ జిల్లాలో ఏర్పాట్లు ★ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు త్వరలోనే నగారా మోగనుంది. కొత్త ఓటరు జాబితా ఇప్పటికే సిద్ధమైంది. కుల గణన ప్రక్రియ కూడా పూర్తికావడంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ, జిల్లాలోని 34 గ్రామపంచాయతీలలో ఎన్నికల నిర్వహణపై సంకేతాలు ఇచ్చారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయా లేదా అనే సందిగ్ధతకు తెరదీశారు. కలెక్టర్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

నోటిఫికేషన్ వచ్చిన వెంటనే:

ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే గ్రామపంచాయతీ మరియు ప్రాదేశిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. గురువారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, అవసరమైన చర్యలు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలిపారు.

జెడ్పీటీలకు ఎన్నికలు కూడా:

మేడ్చల్ జిల్లాలోని మూడు రూరల్ మండలాలకు జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ పాలక వర్గం ఏర్పాటు చేయడంలో ఎటువంటి అభ్యంతరం లేదని, ఇంకా జెడ్పీటీసీ ఎన్నికలు రద్దు చేయాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం అందలేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పూర్తి స్థాయి ఎన్నికల నిర్వహణపై కసరత్తు జరుగుతోందని తెలిపారు.

బల్దియా అనుమతితోనే మున్సిపాలిటీల విలీనం

మున్సిపాలిటీ పరిధిని విస్తరించే విషయంలో బల్దియా పాలకవర్గం అమోదం ఉంటేనే శివారు మున్సిపాలిటీలను విలీనం చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ గౌతమ్ పోట్రూ తెలిపారు. 34 గ్రామాలను మున్సిపాలిటీలుగా చేయాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని ఆయన స్పష్టం చేశారు.

మెట్రో డబుల్ డెక్కర్ భూసేకరణ పూర్తి

మెట్రో డబుల్ డెక్కర్ కారిడార్ కోసం భూసేకరణ పూర్తయిందని, హెచ్ఎండీఏ ప్రాజెక్ట్ నిర్వహణ బాధ్యతలు చేపట్టనుందని కలెక్టర్ తెలిపారు. జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్‌పేట్, జూబ్లీ బస్టాండ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో కారిడార్లు జేబీఎస్ నుంచే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించిన వెంటనే డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ పనులు ప్రారంభమవుతాయని కలెక్టర్ గౌతమ్ పోట్రూ వెల్లడించారు.

లాటరీ ద్వారానే డబుల్ ఇండ్లు

లాటరీ ద్వారా డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించేందుకు కసరత్తు జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు.

# నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు...

## ★కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 06):తాండూరు నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో (యల్ యన్ఆర్) యువసేన అధ్వర్యంలో కంటి వైద్య శిభిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు అన్నారు.గురువారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యం మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేదఅందత్వంతో ఇబ్బందులు పడకుండ ఉండటానికి గ్రామాల్లో యన్‌యన్ఆర్ యువసేన అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గురువారం మంబాపూర్ గ్రామంలో సుమారు 160 మంది వరకు ఓపి చికిత్సలు నిర్వహించగ అందుల్లో సుమారు 50 మందికి పైగా కంటి ఆఫరేషన్ కోసం హైద్రాబాద్‌కు తరలించడం జరిగిందన్నారు.ప్రైవేట్ ఆసుపత్రిలో కంటి ఆఫరేషన్ చేయించుకోవాలంటే సుమారు రూ.50 నుండి 60 వేల వరకు ఖర్చు అవుతుందని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరంలో ఉచితంగా కంటి ఆఫరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు.గత 20 రోజుల క్రితం పెద్దేముల్ మండలం, తాండూరు మండల కర్ణకోట గ్రామంలో నిర్వహించిన కంటి వైద్య శిభిరంలో సుమారు 150మందికి పైగా ఆఫరేషన్‌లు నిర్వహించటం జరిగిందన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాలల్లో శిభిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రతి పేద కుటుంబానికి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చుడాలన్న ఉద్దేశంతో యల్‌యన్ఆర్ యువసేన పనిచేస్తుందన్నారు. అందుకు ప్రతి గ్రామంలో యువసేనలో పనిచేయడానికి యువకులు మందుకు వసప్తున్నారన్నారు. ఈకంటి వైద్య శిభిరంలో మంబాపూర్ స్థానిక మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, శంకర కంటి ఆసుపత్రి క్యాంపు ఇన్‌చార్జీ, వైద్య సిబ్బంది రాధిశ్యామ్, విజయ్,జోష్నా,సందీఫ్‌కుమార్,సిమ్‌రాన్,సమీణ,సుల్తానతో పాటు యల్‌యన్ఆర్ యువసేన సభ్యులు , బీసీ సంఘం అధ్యక్షుడు మహేష్, రాంరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటక జొన్నలే దిక్కు ...

**మొదటిపేజీ తరువాయి...** దీంతో తెల్ల జొన్నకు భలే డిమాండ్ పెరుగుతుందని వ్యాపారస్థులు అంటున్నారు.ముఖ్యంగా షుగర్, బీపీతో పాటు పలు వ్యాదులతో ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరు తెల్ల జొన్న, పచ్చ పోన్న రొట్టెలకు బెదటి ప్రాదాన్యత ఇవ్వడంతో వాటికి ఎల్లప్పుడు డిమాండ్ ఉంటుందని పలువురు అంటున్నారు.కర్ణాటక రాష్ట్రంలో పండించిన జొన్నలను తాండూరు ప్రాతంలోనే విక్రయాలు కాకుండా ఇక్కడి వ్యాపారస్థులు, మహబుబ్‌నగర్, జహిరాబాద్, హైద్రాబాద్ ప్రాంతాలకు కూడ తరలిస్తున్నారు.

పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, మారేపల్లి, జనగాం, ఇందూరు, అడ్కిచెర్ల, పాషాపూర్, జైరాతండా, పెద్దేముల్, పెద్దేముల్‌తండా, నర్సపూర్, రుద్రారం, గోపాల్‌పూర్‌తో పాటు పలు గ్రామాలల్లో రైతులు అధికంగా జొన్న పంటను సాగుచేసేది.రాను రాను గిట్టుబాటు ధర దక్కక పోవడం, ఆరు తడి పంటలు వరి, చెరుకు, పసుపు, అరటి పంటలపై ఎక్కువ అసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా రెండు , మూడు ఎకరాల భూమి ఉన్న రైతులు అప్పు సప్పు చేసి బోరులు వేసుకోని ఆరు తడి పంటలు సాగుచేస్తున్నారు. దీంతో .జొన్న సాగు విస్థిర్ణం ఘణనీయంగా పడిపోతుంది.అప్పట్లో ఎకరాకు 10 నుండి 12క్వింటాళ్ల దిగుబడితో పాటు ఏడాది పాటు పశువులకు మేతను అందేదని , సాగు తగ్గడంతో అటు పశువులకు మేత కరువవడం, ఇటు జొన్నలకు డిమాండ్ పెరుగుతుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులకు కనీసం నాలుగు క్వింటాళ్ల దిగుబడి రాకపోవడంతో జొన్న పంట సాగుపై ఆసక్తి తగ్గించారు.ప్రస్తుతం మార్కెట్లో తెల్ల జొన్నలు రూ.50కిలో పలుకుతుందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.దానికి తోడు పచ్చ జొన్నలకు కూడ భలే డిమాండ్ పెరుగుతుందని చెబుతున్నారు.ముఖ్యంగా షుగర్, బీపీ ఉన్న ప్రతి ఒక్కరు వాటిని వాడటంతో డిమాండ్ పలుకుతుంది.

సబ్సిడీపై మేతను అందచేయాలి...

రాష్ట్ర ప్రభుత్వం జొన్న పంట సాగు తగ్గడంతో రైతులకు జొన్న చోప్పను సబ్సిడీపై అందచేయాలని రైతులు కోరుతున్నారు. గతంలో రూ.450 నుండి రూ.500లకు పట్టు పలకిన చోప్ప నేడు రూ.1000నుండి రూ.1200లు ఖర్చు పెట్టిన అందుబాటుల్లో లేదని , అందుకు ప్రభుత్వం సబ్సిడీపై మేతను అందచేయాలని రైతులకు కోరుతున్నారు.గత ప్రభుత్వాలు సబ్సిడీపై మేతను, గడ్డి విత్తనాలను పంపిణి చేసేదని రైతులు గుర్తు చేస్తున్నారు.ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలో పండించిన పంటను తెల్చుకోని ఈ ప్రాంత రైతులు కాలం గడుపుతున్నారు.

# రిజర్వేషన్‌లపై ఉత్కంఠ

**మొదటిపేజీ తరువాయి...** ముఖ్యంగా వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూర్, కొటాలగూడ, పులుసుమామిడి, గొట్టిముక్ల, పులుమద్ది, ఎర్రవల్లి, మైలార్‌దేవరంపల్లి వంటి పెద్ద గ్రామాలలో ఎక్కువగా అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందకు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఈ నెల 15వ తేదీ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల సమ రానికి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో పోటీ లో నిలబడనున్న నాయకులు వారి వారి కేడర్‌తో పాటు తమ పార్టీల ఆశీస్సుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అన్నీ కలిసొచ్చి నా.. రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే టెన్షన్ పట్టుకుంది. అధిష్టానం గ్రీన్ సిగ్నల్‌తో పాటు రిజర్వేషన్లు సైతం కలిసి రావాలని ఆశావాహులు కోరుకుంటున్నారు.

గ్రామాలలో మొదలైన విందులు

గ్రామాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన ఎన్నికల పోటీకి సై అంటున్న ఆశావహులు ఓ వైపు నోటిఫికేషన్, రిజర్వేషన్ల కోసం ఎదురు చూడగా.. మరోవైపు తమ కేడర్ పెంచుకునేందుకు విందులు ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ మార్కులు కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా కులాల వారీగా ఓట్ల లెక్క వేస్తూ.. పోటీకి సిద్ధమైన సమయంలో ఎలా ముందుకు వెళ్లాలనే ముందస్తు ప్లాన్ చేసుకుంటున్నారు. తమకు అను కూలం గా ఉన్న వ్యక్తులతో రహస్య మంతనాలు సాగిస్తూ ఊళ్లలో తమ పరపతి ఎలా చోట అనుకూలంగా మలుచుకు నేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి

## ★ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల సిరాజుద్దిన్



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతుందని వరాల సిరాజుద్దీన్ అన్నారు గురు వారం మండల కేంద్రం లోని అంబేద్కర్ కాలనీలో రూ. 10 లక్షలఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో గ్రామాలకు నిధులు మం జూరు అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సిసి రోడ్డు అంతర్గత రోడ్ల మురుగు కాలువలు మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేప ట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ పార్లమెంట్ ఇంచార్జ్ సో మర పు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాజ్ పటేల్, రైటర్ నరసింహ, అరిగే సామిల్, మోసిన్, అభి సాంసంగ్, ఆనంద్, వాజిద్ మజ్జు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి, గ్రామీణ క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): క్రీడల అభివృద్ధికి, గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహ మందించడంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందువరుసలో ఉందని తెలంగాణప్రదేశ్ కాంగెరస్‌కమిటి సభ్యులు, ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. క్రీడాకారులంతా ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని తమలోని ప్రతిభను చాటడంతో జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించాలని ఆయన సూచించారు. కడ్తాల్ మండలం ఉమ్మడి మైసిగండి గ్రామపంచాయతి పరిధిలోని గడ్డమీది తాండ సమీపంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి బుధవారం ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటనర్సింహ్మాముదిరాజ్, మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు జవహర్‌లాల్ నాయక్,సేవాలాల్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్పతినాయక్, తదితరులతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మైసిగండి ఎంపిటిసి పరిధిలోని 9 గిరిజన తాండలకు చెందిన క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రీడాకారులనుద్దేశించి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని స్నేహపూర్వక పోటీతో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడతో శరీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, లభిస్తుందని, విద్యార్థులకు ప్రభుత్వపరంగా స్పోర్ట్స్ కోటాలో, విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిభగల క్రీడాకారులను గ్రామస్థాయి నుండీ జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడానికి అన్ని రకాల సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా ప్రపంచ కప్‌లో రాణించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయలు నిజరానా ఇవ్వడం ఇందుకు నిదర్శనమని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ పాండునాయక్, కాన్గుబాయి తాండ నేనావత్ రాజునాయక్, కాంగ్రెస్ నాయకులు బీచ్యనాయక్, చందోజీ, హీరాసింగ్‌నాయక్, , రాజు నాయక్, తులసిరాం నాయక్, బన్సీ నాయక్, రమణ నాయక్, పంత్య నాయక్, రవి నాయక్, బాల్‌రాంనాయక్, యాదగిరి నాయక్, సురేష్,, మల్లేష్ నాయక్, రాంజీ, సుధీర్, రవి, రాజేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో ముందుకుసాగే క్రీడాకారులు ఉన్నతస్థానాల్లో రాణిస్తారు

★శెట్టిపల్లి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానంలో మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యంప్రజాపతి







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): పట్టుదలతో ముందుకు సాగే క్రీడాకారులు విజయాలను కైవసం చేసుకొని ఉన్నత స్థానాల్లో రాణిస్తారని శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం ప్రజాపతి అన్నారు. క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థానాలకు ఎదుగాల మాజీ సర్పంచ్ కోరారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలోని అలివేలుమంగసమేత వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గత మూడురోజులుగా కొనసాగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ప్రజాపతి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము ముఖ్య అతిధులుగా హాజరై ఈ వాలీబాల్ పురుషులు, మహిళల విభాగంలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. పురుషుల విభాగంలో వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి గెలుపొందిన ఆకుతోటపల్లికి చెందిన నరేందర్‌రెడ్డి, రెండవ బహుమతి హెట్రో జడ్చర్ల, మూడో బహుమతి చంద్రధన గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులు గెలుపొందారు. మహిళా విభాగంలో షా అకాడమీ మొదటి బహుమతి, కోటి ఉమెన్స్ రెండో బహుమతి, కరీంనగర్ ఫోర్త్ సత్యం మూడో బహుమతులను గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విజేత జట్లకు మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం, పాపిశెట్టి రాము చేతులమీదుగా బహుమతులతో పాటు షీల్డ్‌లను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆయా జట్ల క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- 16వ తేదీన జరిగే భవన నిర్మాణ రంగం జిల్లా మహాసభను విజయవంతం చేయండి - ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి పిలుపు**



మొయినాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 6 ) భవన నిర్మాణ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మొబైల్ టాయిలెట్ మంచినీటి వసతులు ఐదు రూపాయలకే భోజన కల్పించాలని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

గురువారం మండల పరిధిలోనిలోని అజిత్ నగర్ లేబర్ అడ్డా దగ్గర ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మండల ఇన్చార్జి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె రామస్వామి హాజరై కార్మికుల తో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం అడ్డాల దగ్గర కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మొబైల్ టాయిలెట్స్ మంచినీటి వసతి ఐదు రూపాయలకే భోజనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ నెల 16వ తేదీన భవన నిర్మాణ రంగం జిల్లా మహాసభ ఉంటుందని ఈ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మొయినాబాద్ మండల కార్యదర్శి కె శ్రీనివాస్ జిల్లా బిఓసి నాయకుడు రాజు మరియు కార్మికుల పాల్గొన్నారు

# ప్రజల సమస్యలపై అధికారులకు చిన్న చపు తగదు



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 6)ః ప్రజల సమస్యలపై అధికారులకు చిన్న చపు తగద ని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని పలు సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్రచేస్తూ తిరుమల హిల్స్ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా పలు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుప్పాలగూడా తిరుమల హిల్స్ రోడ్డు నెంబర్ 12కూడలిలో తీవ్ర రూపంలో ఉన్న దిగుడు కారణంగా వాహనాలకు ఇబ్బంది కలుగుతుందని, అలాగే బయోత్ కాలనీలో ఇదే పరిస్థితి అని, గోల్డెన్ టెంపుల్ వద్ద రహదారి మరమ్మత్తులను చేయకుండా జల మండలి వారు తొవ్విన తొవ్వకాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జలమండలి, మున్సిపల్ అధికారులు చోరువ చూపి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కొరారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్‌గౌడ్, బుద్దోలు బాబు, మాల్యాద్రినాయుడు, ఉపేంద్రనాద్‌రెడ్డి, అందెలక్ష్మణ్‌రావు, సంఘం శ్రీకాంత్, మహమ్మద్ అక్రమ్, షేక్ ఆరిఫ్, ఆరిప్‌మహ మ్మద్, శ్రీనివాస్‌చారి, సురేందర్‌రాజు, భాషా, శ్రీధర్, చంద్రశేఖర్, సుమనలిని, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బండంగ్‌పేట్ డిగ్రీ కళాశాలలో యూత్ ఫర్‌సోషల్ ఇంపాక్ట్



బడంగ్‌పేట్, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 06): బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుమాట్లాడుతూ..విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి ఆలోచన వ్యాపార దృక్పథం మనకు ఆదాయాన్ని సమకూరుస్తాయని అన్నారు. కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... రిజిస్ట్రేషన్ చేసుకుని వారి ఆలోచనలు కొత్తకొత్తవి ఆ యాప్ ద్వారా వివరించాలని కోరారు. డాక్టర్ రేవతి మాట్లాడుతూ... నూతన ఆలోచనలు సమాజానికి ఉపయోగపడే విధంగా పారిశ్రామికవేత్తలు రేపుదిద్దుకునే అవకాశం కల్పించబడుతుందని అన్నారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ... యువత సన్మార్గంలో నడవాలని భవిషత్ ఉపాధికి ఇలాంటి ఫార్మాలాలు అవసరమని అన్నారు. కార్యక్రమంలో జ్యోతి, రాయరాజు, నర్సింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని కలెక్టర్‌కు వినతి



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( పిబ్రవరి 06): ప్రజారోగ్య కేంద్రంలో రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యూలర్ చేసి,పోస్టులను పెంచాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయుసి జిల్లా ప్రధానకార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి, కార్యదర్శి చంద్ర యాదవ్, ఏఎన్‌ఎం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ, జయమ్మ, బాలాపూర్ ఆరోగ్య కేంద్రం ఏఎన్‌ఎంలు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ... గత ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని మోసం చేశారని,అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏఎన్‌ఎంల బాధలను గుర్తించి రెగ్యూలర్ చేయాలని కోరారు. గత 18 సంవత్సరాలు ప్రజల ఆరోగ్యం కోసం తమ విలువైన సమాయాన్ని వెచ్చిస్తున్నారని, అవార్డులు, రివార్డులు వచ్చే విధంగా కృషి చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెండవ ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ స్కీం కింద 30 పాఠశాలలు ఎంపిక

- నిధులను సరిగ్గా వినియోగించుకోవాలి
- ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): జిల్లా లో ప్రదాన మంత్రి స్కూల్స్ పర్ రైసింగ్ ఇండియా (పిఎంఎస్ఎచ్ఆర్ఐ) స్కీం క్రింద 30 పాఠశాలలను ఎంపిక చేయడము జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా లోని 30 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పిఎంఎస్ఎచ్ఆర్ఐ)స్కీం కింద రెండు విడతలలో కలిపి 30 పాఠశాలలు ఎంపిక కావడం జరిగిందని, ఇందులో (06) ఆదర్శ పాఠశాలలో (02) కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, (02) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, (02) గురుకుల పాఠశాలలు అదేవిదంగా (18) ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఎంపిక కాబడిన ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. ప్రతి పాఠశాల యొక్క కనీస అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల యొక్క కనీస అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ పీఎం శ్రీ స్కీం కింద వచ్చిన నిధులను సరిగ్గా వినియోగించుకోవాలని, ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని తదుపరి జరగబోయే సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా లో వసతి గృహాలలో చేపట్టిన పనులపై మరియు పాఠశాలకు మంజూరు అయిన నిధులను ఏ విధంగా వినియోగించుకోవాలో ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ మావేశములో జిల్లా విద్యా శాఖాదికారి రేణుక దేవి, ప్రదానోపద్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి : జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్







వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): 2024-25 రబీ ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు తెలిపారు. సోమవారం రబీ 2024-25 ధాన్యం సేకరణ కార్యచరణ ప్రణాళిక, 2023-24 సిఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, మిల్లర్ల అసోసియేషన్ల బ్యాంకు గ్యారంటీ పత్రాల సమర్పణ తదితర అంశాలపై పౌరసరఫరాల ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ ఉన్నత అధికార తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులు, జిల్లా మేనేజర్లు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... 2024-25 రబీ సీజన్ లో 2,25,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వుందని, లక్ష టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలన్నారు. 2023-24 ఖరీఫ్ సీఎంఆర్ వంద శాతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు గోదాములలో ధాన్యం నిలువలను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం దుర్వినియోగం కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి తో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

### విఆర్ఏ వారసుల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం : మాజీ బీసీ కమీషన్ సభ్యులు, బీఆర్ఎస్ యువ నాయకులు శుభ ప్రద్ పటేల్




వికారాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): గత ప్రభుత్వం విఆర్ఏ లకు ఉద్యోగాలు ఇచ్చిందని,గత ప్రభుత్వమే విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని జీ.ఒ 81,85ని తీసుకువచ్చిందని, అధికారంలోని వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం దానిని పట్టించుకోవడం లేదని మాజీ బీసీ కమీషన్ సభ్యులు,బీఆర్ఎస్ యువ నాయకులు శుభ ప్రద్ పటేల్ అన్నారు.ఈ నెల 4న వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వలంటూ రేవేన్యూ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసేందుకు రాష్ట వ్యాప్తంగా ఉన్న వీఆర్ ఏ వారసులు వెళ్లగా పోలీసులు వారిని ఆక్రమంగా ఆరెస్టులు చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ విఆర్ ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరి రాములు పిలుపు మేరకు విఆర్ఏ జేఏసీ జిల్లా అధ్యక్షులు పూజరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వికారాబాద్ తహాసిల్దార్ కార్యాలయం నుంచి ఎన్‌టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యాక్రమంలో బీఆర్ ఎస్ యువనాయకులు శుభప్రద్ పటేల్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేఃల్ మాట్లాడుతూ....గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఎస్ లను గుర్తించి దాదాపు 16000 మందికి ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీఆర్ఏ లు ధర్నా చేస్తున్న సమయంలో టెంట్ల కిందికి వచ్చి తాము అధికారంలోకి వచ్చిన వేంటనే వీఆర్ఏ లకు ఉద్యోగాలు ఇస్తామని చేప్పి నేటికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వీఆర్ఏ కుటుంబీకులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన ధర్నాలు చేసేందుకు సిద్దంగా ఉండాలని చేప్పారు. ఈ సమస్యను కేటీఆర్ దృష్టకి తీసుకు వెళ్తామని వారు వీఆర్ఏలకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. అనంతరం వీఆర్ఏ జేఏసీ జిల్లా అధ్యక్షులు పూజరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తుందని, కానీ నియామకాలు చేపట్టాలని జీ.వో వచ్చి 18 నెలలు గడుస్తున్న ప్రభుత్వం ఎందుకు నియమాకాలు చేపట్టడం లేదని ప్రశ్నించారు.ఎంతో మంది విఆర్ఎలు ఆత్మాహత్యలు చేసుకున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వం అంటూనే విఆర్ఏలను ఆక్రమ అరేస్టులు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చేపట్టకపోతే ధర్నాలు, నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మహీపాల్,జేఏసీ జిల్లా కార్యదర్శి సంగమేశ్, నాయకులు జనార్ధన్,శ్రీనివాస్, సంగమేష్, ఆశోక్, బంటు రమేష్ తదితరులు ఉన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): జిల్లా లోని నాలుగు నియోజకవర్గాలలో చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులతో ఏర్పటు చేసిన సమావేశము లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో నాలుగు నియోజకవర్గాలలో రెండు పడకల గదుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు జిల్లా లో 851 ఇండ్లు పూర్తి అయినవని, మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తే పేదవారికి ఇండ్లు అందుబాటులోకి వస్తాయని , ఇండ్లకు నివాసయోగంగా ఉండేందుకు అవసరమైన వాటర్ సప్లయ్, రోడ్లు , డ్రైనేజీ ,విద్యుత్, తదితర మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని శాఖ ల సమన్వయంతో ముందుకేల్లాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వారిగా ఎక్కడ ఏ ఏ పనులు పూర్తి అయ్యాయి. ఇంకా ఎన్ని పురోగతిలో ఉన్నవి, పూర్తి కావలసినవి ఇంకా ఎన్ని ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతి రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పోరేషన్ వారి అధ్వర్యంలో చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, నిర్మాణంలో ఉనటువంటి ఇండ్ల పనులను వివిధ శాఖల సమన్వయంతో పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశములో జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు) సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ కృష్ణయ్య, పంచాయతి రాజ్ ఈ ఈ ఉమేష్, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ శ్రవన్ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర అర్ధ మండల శివ దీక్షలు ప్రారంభం



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నీటి గుండాల మధ్యలో స్వయంభుగా వెలసిన బ్రహ్మసూత్రం కలిగిన శివాలయం తాండూరు నియోజకవర్గంలో ప్రముఖ శైవ క్షేత్రలైన శ్రీరామలింగేశ్వర, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సన్నిధిలో అర్థ మండల శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. శివ దీక్ష స్వీకరిస్తే ఎలాంటి పుణ్యఫలాలు లభిస్తాయో.. ప్రత్యేకంగా తెలుసుకుందాం.. శివ స్వాముల ఓం నమః శివాయ అంటూ.. స్వామివారిని నామస్మరణను స్మరించుకోవడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు మారుమోగాయి. స్వామివారి సన్నిధానంలోని అభిషేక మండపంలో ఆలయ అర్చకులు జంగం రాజు,జుంటుపల్లి బిచ్చయ్య స్వామి అధ్వర్వంలో శివ భక్తులు శివమాల ధరించారు.ముందుగా అర్చకస్వాములు,వేద పండితులు ప్రత్యేక పూజలు స్వామివారికి శాస్త్రోక్తంగా నిర్వహించారు.తరువాత నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివ మాల ధారణను గావించారు.మహా శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి,మహా శివరాత్రి నాడు.. లింగోద్భవ సమమయంలో శివ స్వాములు మాల విరమణ చేసి..స్వామివారిని దర్శించుకుంటారు.దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి,సిరి సంపదలు,సుఖ సంతోషాలు కల్గుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష,లయకారుడైనా పరమశివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకమని అన్నారు.అందుకే శుభకరుడైన మహాశివుడిని భక్తులు భక్తి శ్రద్ధలతో కొలుస్తారు.దీక్షల్లో అత్యుత్తమైనది శివదీక్ష అని.. మహాశివరాత్రి వరకు 21 రోజుల పాటు శివమాల ధరిస్తారు.ప్రతి రోజు సూర్యోదయం,మధ్యాహ్నాం, సాయంత్రం ఇలా ప్రతి రోజు కఠిన నియామాలతో శివుడిని పూజిస్తూ.. కఠిక నేలపై నిద్రిస్తారు.వీటిలో శివ దీక్షలు అర్థమండల దీక్ష 21 రోజులు ధరిస్తారని అర్చక స్వాములు చెబుతున్నారు. శివమాల ధరించే స్వాములు కఠిన నియమాలు పాటిస్తారని, తప్పని సరిగా శివుడికి అభిషేకం చేసిన తర్వాతనే లింగం దర్శించుకున్న తరువాతే స్వాములు మాలలు వేస్తారు. నుదుట విభూతి, చందన వర్ణం వస్త్రాలను ధరించి,కుంకుమ చందనం, మెడలో రుద్రక్షమాల ధరిస్తారు. దీక్ష సమయంలో (కఠినమైన) శాస్త్రోక్తంగా నియమాలు పాటిస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని ఆర్చకులు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ,ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

**మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ▸▸ మండల కేంద్రంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ▸▸ పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్**



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని దండేట్కర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఏ సమయంలోనైనా వచ్చే అవకాశం ఉన్నందున పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉన్నదని, ప్రజలు మళ్లీ కేసీఆర్‌నే కోరుకుంటున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్పా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతున్నా..ఏ ఒక్క అభివృద్ధి కూడా గ్రామాల్లో కనిపించడం లేదని చెప్పారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ దొంగ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేకపోతున్నా కారణంగా ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయిందన్నారు. ఈ నెల 10వ తేది లోపు అన్ని గ్రామాల్లో సమావేశాలు జరిపి, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని, భవిష్యత్ అంతా మనదేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఏ స్థానిక సంస్థ ఎన్నికలు జరిగినా ప్రజలు ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్క రాంరెడ్డి, నర్సింగ్ వెంకటేష్, మండల అధ్యక్షుడు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ పుల్లారెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ యాదయ్య, మాజీ ఎంపీపీ మంకు ఇందిర, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష, మాజీ ఎంపీటీసీలు సుకన్య, అనిత, నాయకులు జంబుల కిషన్ రెడ్డి, ఆకారం కృష్ణ, మాజీ సర్పంచ్‌లు నాగరాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రఘు, యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్త, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు ప్రశాంత్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలి

**- పోస్టులను పెంచాలనే డిమాండ్ చేస్తూ నిరసన - కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు**



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : ప్రజా ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలని వారి పోస్టులను పెంచాలని కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శికే చంద్రయాదవ్ ఏఎన్ఎం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పద్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ... గత ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేస్తానని హామీ ఇచ్చి గుర్తు చేశారు. ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీరి బాధలను అర్థం చేసుకొని వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాలుగా వీరు ప్రజల కోసం ఆరోగ్య కేంద్రాలలో విలువైన శ్రమను చేసి ప్రభుత్వాలకు అవార్డులు రివార్డులు వచ్చే విధంగా కృషి చేసిన వీరిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. సెకండ్ ఏఎన్ఎం లను అందరిని రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నీటి సమస్యకు పరిష్కారం చూపా

**– ఏళ్ల తరబడి ఎదురు చూసిన నీటి సదుపాయం నేటితో అందుబాటులోకి – సంతోషం వ్యక్తం చేసిన బీజేఎంసీ మాజీ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : దశాబ్దాల కాలం నుంచి ఎదురు చూస్తున్న ఎదురు చూపుకు నేటితో కాలం చెల్లిందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. కార్పోరేషన్ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూనే కార్పోరేషన్‌కు నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించడంలో తాను సఫలీకృతమయ్యానని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటి సమస్యకు పరిష్కారం చూపేలా మంత్రి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటిని అందించేందుకు ఎంతగానో కృషి చేశానన్నారు. ఈ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ పెద్దలతో చర్చించి పరిష్కారానికి చొరవ చూపానన్నారు. కేవలం తనకు దక్కిన సంవత్సరం కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వాటిని పూర్తి చేశానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు మంచినీటిని చేరువ చేశానన్నారు. బడా నాయకులు కూడా చేయలేని పనిని అధికారుల దగ్గరకు వెళ్లి ఒప్పించుకొని ఫిల్టర్ బెడ్స్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇకపై ప్రజల నీటి కష్టం తీరనుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ, ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి

**నేదునూరు గ్రామస్తులు ఆర్డీవో కార్యాలయంలో వినతి**




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 06): స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎస్సీ, బీసీలు రిజర్వేషన్లు కల్పించాలని గ్రామస్తులు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. మండలంలోని నేదదునూరు గ్రామ ప్రజలు గురువారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందిస్తూ... గ్రామంలో స్థానిక ఎన్నికలు వచ్చిన నాటి నుండి ఎస్సీలకు ఒకటి ,బీసీలకు రెండు సార్లు రిజర్వేషన్లతో అవకాశం కల్పించారని అన్నారు. మిగిత అన్ని పర్యాయాలు జనరల్ భ్యర్థులకు కేటాయించారని తెలిపారు. దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరిగిందని, రిజర్వేషన్లతో రాజకీయంగా వెనుకబడిపోయారని ఆవేదన చెందారు. గ్రామంలో 85 శాతం ఉన్న వర్గాలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, మా వినతిని మీ ద్వారా ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. మాకు అన్యాయం జరిగితే గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున వంటవార్పుతో నిరసన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంద్రకంటి రవిందర్ గౌడ్, సాటు మైసయ్యయాదవ్, సోమరాజు వెంకటేష్, వరుణ్, యాదయ్య, శ్రీశైలం,పి.యాదయ్య,శివరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# సామ మహేందర్‌రెడ్డికి అభినందనలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( పిబ్రవరి 06): కందుకూరు మండల బీఆర్ఎస్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి నియోజకవర్గం కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా అభినందనలు వెల్లువెత్తాయి. మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సింహరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, సోషల్‌మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డిలు మహేందర్‌రెడ్డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, నాయకులు దర్శన్‌రెడిడ,రవిందర్‌రెడ్డి, సరికొండ వెంకటేష్ గౌడ్, బాల్‌రెడ్డి, సూపర్ కృష్ణారెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు గుయ్యని సామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ రికార్డులు స్వాదీనం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో అక్రమ లే అవుట్‌లు కొనసాగుతున్నాయనే విషయమై గురువారం పంచాయితీ రాజ్ ఉన్నతాధికారులు రికార్డులు తనిఖీ చేశారు. ఇందులో బాగంగా డివిజనల్ పంచాయితీ అధికారి మల్లారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అన ంతరం గ్రామ పంచాయితీ లే అవుట్‌లకు సంబందించిన రికార్డులను సీజ్ చేసి తమ వెంట తీసుకెళ్లారు. గ్రామ పంచాయితీ పరిధిలో ఎలాంటి అక్రమ లేఅవుట్‌లు జరగకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. గ్రామ పంచాయితీ నుండి స్వాదీనం చేసుకున్న రికార్డులను జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయంలో అప్పగించడం జరుగుతుందని, అక్రమ లే అవుట్‌లను గుర్తిస్తే వాటిపై కఠిన చర్యలుంటాయని మండల పంచాయితీ అధికారి కిష్టయ్య తెలిపారు.

# శెట్టిపల్లిలో భక్తిశ్రద్ధలతో సయ్యద్ దావల్ వలీ దర్గా గందోత్సవం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో గురువారం హజ్రత్ సయ్యద్ దావల్‌వలి దర్గా గందోత్సవాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని శెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఇంటి నుండి గంధాన్ని తీసుకొచ్చి ఊరి సమీపంలో ఉన్న దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనల అనంతరం సమర్పించారు. అనంతరం గ్రామానికి చెందిన షకీల్ ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, సయ్యద్ దావల్ పాషా, షకీల్, షరీఫ్, షఫీ,నర్సింహ్మా, ముతోజు పెద్దాచారి, సాయి, దినేష్, రంజాన్, షఫీ, మహేష్, జంగయ్య, నాగేష్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు భారత చట్టాలపై అవగాహన పెంపోందించుకోవాలి - ఏహెచ్‌టియు ఎస్ఐలు






ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవర్ 06) : ప్రతి ఒక్కరు తమ స్వియ రక్షణతో పాటు, హక్కులు సాధించాలన్న న్యాయ చట్టాలపై అవగాహణ పెంపోందించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ఏహెచ్‌టియు ఎస్ఐలు జి.వెంకట్ శ్రీను, కె.రాములు నాయక్‌లు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏహెచ్‌టియు రాచకొండ వారి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మహిళలు, బాలికలపై లైంగిక వేదింపులు, బాలకార్మికులు, బలవంతపు వ్యబిచారం, బాల్య వివాహాలు, మహిళల అక్రమ తరలింపులు, సైబర్ క్రైం, రోడ్డు భద్రత, భారత చట్టాలపై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మహిళలు, బాలికలు తమపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలన్న, ఆత్మస్థైర్యం పెంపోందించుకోవాలన్న చట్టాలపై అవగాహణ ఎంతో అవసరమని గుర్తు చేశారు. రోడ్డు భ్రదతలను పాటించి రాష్ట్రాన్ని రోడ్డు ప్రమాధాల నివారణ రాష్ట్ర సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అవగాహణ పెంపోందించుకోవాలని, సైబర్ నేరాలకు 1930 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్, ఏఎస్ఐలు పి. శ్రీనివాస్ రావు, అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నిజాంపేట్ మేడిపల్లిలో ఉరుసు

★ మాజీ సర్పంచ్ తనయుడు సిహెచ్ నరసింహ



పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): పూడూర్ మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో నేటి నుంచి మహబూబ్ సుభాని ఖాజాబంధనవాజ్ దర్గా ఉరుసు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ తనయుడు కృషి రత్న అవార్డు గ్రహీత సిహెచ్ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..7న ఉదయం నుంచి గంధం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు 8న దీపారాధన 9నాడు ఖావాలి కందుర్గ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు భక్తులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అన్నారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉరుసు ఉత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతి నిర్వహణ



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒత్తిడిని జయించడం ఎలా పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు ఎలా సాధించాలి. జీవితంలో ఉన్నత స్థానానికి చెరడానికి మెలకువలు అధిక మార్కులతో ఉత్తీర్ణత ఎలా సాధించాలి. తల్లిదండ్రులగురువుల స్థానాన్ని. జీవిత గమ్యానికి నిర్దేశాన్ని ఎలా రూపొందించు కోవాలి. సెల్ ఫోన్ అడిక్షన్ సినిమా విద్యార్థులపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుంది వాటికి ఎలా దూరంగా ఉండాలి. మొదలగు విషయాల గురించి మేము సైతం ఫౌండేషన్ రాకంచెర్ల పెంటయ్య సహకారంతో చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దోమ ప్రాంతానికి చెందిన ప్రేరణ తరగతుల నిర్వాహకుడు సేవక్ కుమార్ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో దోమ ఎంఈఓ వెంకట్ దోమ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, మోత్కూర్ ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్, అయినా పూర్ ప్రధానోపాధ్యాయులు బాబు చంద్ బొంపల్లి నుండి ముత్యప్ప ఊటుపల్లి నుండి చంద్రశేఖర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఐ.టి.ఐ లో ఫిబ్రవరి 10 సోమవారం ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ (క్రూఅకనిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు తెలిపారు. ఈ ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ నందు వివిధ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఐటిఐ, ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అప్రెంటిషిప్ మేళ కు వచ్చేవారు పదవ తరగతి మరియు ఐటిఐ మార్క్స్ మెమో, కుల దృవీకరణ సర్టిఫికేట్ తో పాటు పూర్తి వివరాలతో కూడిన బయోడేటా ఫారాన్ని తీసుకొని రావాల్సిందిగా అదే విధంగా ఏదైనా సమాచారం కోసం 9177472488ను సంప్రదించగలరు అని ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు ప్రకటనలో తెలిపారు.

# మేడ్చల్ జిల్లాలో గ్రామీణ నిరుద్యోగ యువతకు జాబ్ మేళాలు




మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశాలను అనుసరించి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (ఈజిఎంఎం) ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహించనున్నారు.జిల్లాలో ఫిబ్రవరి 8న శామీర్‌పేట, ఫిబ్రవరి 10న మేడ్చల్ లో ఈ మేళాలు జరగనున్నాయి. అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, జియో టెక్నాలజీస్, జీవీకే-కైరోస్, సిపెట్ (చర్లపల్లి), నిర్మాణ్, త్రెడ్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ వంటి ప్రముఖ ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నాయి.
జాబ్ మేళా వివరాలు:
తేది: 08.02.2024 సమయం: ఉదయం 10:30 గంటలకు స్థలం: మండల ప్రజా పరిషత్ కార్యాలయం, శామీర్‌పేట.తేది: 10.02.2024 సమయం: ఉదయం 10:30 గంటలకు స్థలం: జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, మేడ్చల్.
అర్హతలు: వయస్సు: 18-30 సంవత్సరాలు అర్హత: సంబంధిత కంపెనీల నియామక నిబంధనల ప్రకారం.ఈ అవకాశాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తిగల అభ్యర్థులు అవసరమైన ధృవపత్రాలతో హాజరుకావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సూచించారు.

# ఎంఈఓ సుధాకర్ రెడ్డికి ఘనంగా ఆత్మీయ సన్మాన మహోత్సవం



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): మండల కేంద్రంలో ఘనంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి పదవి విరమణ చేసిన సుధాకర్ రెడ్డి,మండల పరిషత్ సమావేశం హాలులో శాలువ, పూలమాలాలతో సత్కరించి... వారు చేసిన సేవలను కొనియాడడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పుష్పలీల,ఎంపీవో గాలి యాదయ్య, ఏపీఓ జనార్ధన్, వివిధ పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండల బీసీ మహిళా అధ్యక్షురాలుగా రుక్మాపూర్ శివలీల



పెద్దేముల్ , మేజర్‌న్యూస్ (పిబ్రవరి 06):పెద్దేముల్ మండల బీసీ మహిళ అధ్యక్షురాలుగా రుక్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెద్ద కుర్వ శివలీల ఎన్నికయ్యారు. గురువారం జాతీయ బీసీ కార్యవర్గ సభ్యుడు తాండూరు నియోజక వర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ కందుకూరి,వికారాబాద్ జిల్లా బీసీ మహిళ అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారీ చేతుల మీదుగ నియామక పత్రంను శివలీలకు అందచేశారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ నేటి ఉద్యమంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అందుకు అనుగునంగా నేడు ఎన్నికైన శివలీల తన వంతు బాధ్యతగా ప్రతి గ్రామంలో మహిళ కమిటీలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.శివలీల మాట్లాడుతూ నాపై నమ్మకంతో పెద్దేముల్ మండల అధ్యక్షురాలుగా ఏ నమ్మకంతో ఏకగ్రీవంగా నియమించారో అదే విదంగా ప్రతి గ్రామంలో కమీటీలు వేస్తానన్నారు.నన్ను నియమించినందుకు రాజ్‌కుమార్, సయ్యద్ షుకులకు ధన్యవాదాలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకుర్,జిల్లా మహిళ అధ్యక్షురాలు మధులత,బీసీ జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్,నియోజక వర్గ మహిళ అధ్యక్షురాలు అనిత,పెద్దేముల్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు శ్రావన్‌కుమార్,బషీరాబాద్ మండల బీసీ మహిళ అధ్యక్షురాలు వీరమని, బీసీ మహిళ ప్రతినిధులు లక్ష్మీ నరసింహ, మంజుల, విజయలక్ష్మీ,సోషల్ బీడియ ఇన్‌చార్జ్ బస్వరాజ్,యువ నాయకులు మల్లేశం,జుంటుపల్లి వెంకటేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో ....మారు మూల తండాలు అభివృద్ధి




పెద్దేముల్ , మేజర్‌న్యూస్(పిబ్రవరి 06): తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో తండాలు అభివృద్ధి చెందుతున్నాయని పెద్దేముల్ మండల మదనంతపూర్ తండా వాసులు వినయ్‌ఖుమార్, బీమ్లా నాయక్, రమేష్‌నాయక్,లక్ష్మన్‌తో పాటు పలువురు తెలియచేశారు.గురువారం మదనంతపూర్‌తండాల్లో యన్‌ఆర్‌ఈజీఎస్ రూ.5లక్షల నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ప్రారంభం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయన్నారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తండాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని పలువురు కొనియాడారు.రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే చేయబోతున్నారన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హమీలను ఒకటి వెంట మరొకటి అమలు చేయడం జరుగుతుందన్నారు.

# శామీర్‌పేట సీఐ శ్రీనాథ్‌కు కాంగ్రెస్ నేతల సన్మానం




శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): శామీర్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం శామీర్‌పేట సీఐ శ్రీనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు స్థానిక సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖకు అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు.

# ఆడపడచులకు పట్టగొలుసుల సంగతి ఏంటి



▶▶ డ్రామా కంపనీ పెట్టి నడుపుకో పీవిఆర్

▶▶ ఎమ్మెల్యే పై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్

▶▶ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజల ముందు ఓట్ల కోసం నువ్వు ఆడిన డ్రామాలు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలను ఎవరిని అడిగినా చెపుతారని, అనవసరంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తుంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనిమర్ నాయకులు మాట్లాడుతూ షాద్‌నగర్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, అభివృద్ధిలో ఇతర పార్టీ నాయకులను భాగ స్వామ్యం చేసుకుంటూ ముందుకు పోతున్న ఎమ్మెల్యే శంకర్‌పై దుమ్మెత్తిపోయడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్య, వైద్యం, సంక్షేమంపై ప్రణాళికాబద్ధంగా ఎమ్మెల్యే ముందుకు పోతూ అందరు ఎమ్మెల్యేలకు రోల్ మోడల్‌గా నిలిచే ప్రయత్నం చేస్తున్న మంచి వ్యక్తిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. బీజేపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రస్థావన తెస్తూ గ్రామాల్లో తిరిగేందుకు సిగ్గు, లజ్జ ఉండాలి అనే పదాన్ని వాడటంపై వారు తీవ్రంగా మండి పడ్డారు. రైతులను మోసం చేసి నల్లచట్టాలు తెచ్చిన బీజేపి పార్టీకి చెందిన నీవా మా ఎమ్మెల్యే గురించి మాట్లాడేది అంటూ విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో లక్షిదేవిపల్లి, పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదా అంటూ ప్రగల్బాలు పలికిన బీజేపి నాయకులు ఎన్నికలు గడచిన తరువాత నోరు మెదపడం లేదన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు డ్రామాలు చేసిన పీవిఆర్ హెల్మెట్ల పంపిణీ, చీరలు, అంబలి అంటూ అందరినీ మభ్యపెట్టే ప్రయత్నం చేశాడన్నారు. ఈ సందర్భంగా అప్పట్లో ప్రజలకు సింహం గుర్తుతో కూడిన టోకోన్లను మీడియా ముందు ప్రదర్శించారు. ఎన్నికలు గడచిన వెంటనే ఆడపడచులకు పట్టగొలుసులు ఇస్తామని టోకెన్లు ఇచ్చి మాట తప్పిన నిన్ను గ్రామాల్లో తిరగ నిచ్చే పరిస్థితి లేదన్నారు.

ఇవిగో బోగస్ ఓట్లు ...

బోగస్ ఓట్ల ఏరివేతపై ఎమ్మెల్యే శంకర్ మాట్లాడితే బీఆర్‌ఎస్ నేత రాజావరప్రసాద్ స్పందించడంపై కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. ఈ సందర్భంగా రాజా వరప్రసాద్ చేసిన విమర్శలను వారు తిప్పికొట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్‌గా కొన్ని గ్రామాల్లో బోగస్ ఓట్లను ఏర్పాటు చేసింది నిజమేనని అన్నారు. నందిగామ, పీర్లగూడ,మొదళ్లగూడ,తీగాపూర్, మజీద్ మామిడిపల్లి తదితర గ్రామాల్లో బోగస ఓటర్లు ఉన్నారని, అ విషయమై ఆర్డివోకు ఆధారాలతో సహా ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. ఈ బోగస్ ఓట్ల తతంగం వెనక ప్రతిపో పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిది హస్తం ఉందని త్వరలోనే ఆయన పేరు బయటకు వస్తుందన్నారు. ఈ తతంగం బయటపడుతుందని బావించిన వారు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. బోగస్ ఓట్లు ఉన్నాయని నిరూపిస్తే ముక్కు భూమికి రాస్తానన్న వ్యక్తి ఇప్పుడు ఏమంటారో చెప్పాలన్నారు. బోగస్ ఓట్లకు సంబందించి పూర్తి వివరాలు ఇస్తామని ముక్కు భూమికి రాయడానికి ఎప్పుడు వస్తారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ కో ఆర్డినేటర్ రఘునాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, హరినాథ్ రె డ్డి, సీనియర్ నాయకులు ఎండి ఇబ్రాహిం, పురుషోత్తం రెడ్డి, చంద్ర శేఖర్, సీతారాం, గంగనమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఆమోదించింది కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వం తరపున వర్గీకరణపై ఒక తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపిన నేపథ్యంలో ఎస్సీ సామాజిక వర్గం తరపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీసెల్ చైర్మన్ ఎన్. ప్రీతం, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జలపల్లి నరేందర్, వినోద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

**ఎస్సై కే. అరుణ్ కుమార్**







నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06):అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న టిప్పర్లను నవాబుపేట్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కే.అరుణ్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం .....నవాబుపేట్ మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేపడుతుండగా నర్సింగి నుండి నవాబ్ పేట్ వైపు వస్తున్న 2 టిప్పర్ల ఎర్రమట్టి డ్రైవర్లను అనుమతి పత్రాలు చూపాలని కోరడంతో లేవని తెలిపారు.నిబంధనకు విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తుండడంతో టిఎస్ 12 యుడి 6006,టిఎస్ 08 యుఈ 8593 నెంబర్లు గల రెండు ఎర్రమట్టి లోడ్ టిప్పర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా ఎర్రమట్టి తరలించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే. అరుణ్ కుమార్ అన్నారు.

# పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయాలి

★ విద్యాశాఖ సమన్వయంతో ప్రణాళికలు రూపొందించుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 10వ తేదీన నులిపురుగుల నివారణ దినంను పురస్కరించుకొని వైద్య ఆరోగ్య - కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల సమన్వయం కోసం జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ మీటింగు జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 2,34,622 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసే విధంగా అన్ని శాఖల సమన్వయంతో ముఖ్యంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రణాళికలు రూపొందించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ నులిపురుగుల వలన పిల్లలలో కలిగే దుష్పరిణామాలను, మానసిక ఆరోగ్య సమస్యలను వివరిస్తూ ఆల్బెండజోల్ మాత్రల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ




కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖధిపతులు మరియు వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల తొలగింపు : కమిషనర్ భాస్కర్ రెడ్డి హెచ్చరిక




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలను గుర్తించి, కమిషనర్ భాస్కర్ రెడ్డి ఆదేశాలతో పట్టణ ప్రణాళిక అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది డిమాలిషన్ చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం నాగారం ప్రధాన రహదారిలోని బాలాజీ స్వీట్ హౌస్ పై నిర్మించిన 2వ, 3వ అంతస్తులను, రాంపల్లి రిక్విల్ ఫోర్డ్ స్కూల్ కమాన్ వద్ద గల సెల్లార్ ' మొదటి అంతస్తులను, రాంపల్లిలోని లక్ష్మి నగర్ అలాగే శ్రీనగర్ పరిధిలోని షెడ్డులను కూల్చివేశారు. రెసిడెన్షియల్ నిర్మాణాలకు తెలంగాణ భవన అనుమతి అండ్ స్వీయసర్టిఫికేషన్ విధానం (టీజీ బి-పాస్) ద్వారా అనుమతి తప్పనిసరి కాగా, కమర్షియల్ నిర్మాణాలకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ) అనుమతులు తప్పక పొందాలని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. టీజీ బి-పాస్ అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపడితే అవి అక్రమంగా పరిగణించబడతాయి. అందువల్ల భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని కమిషనర్ భాస్కర్ రెడ్డి సూచించారు. అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించబోమని, నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ భాస్కర్ రెడ్డి హెచ్చరించారు.

# సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు రూ. 9 లక్షల సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ రాములు, సురేష్, జాఫర్, బాల్ రాజ్, రాము, రమేష్ శేఖర్, భాస్కర్, ఇంత్యాజ్, హైమద్, బసిర్, మహేష్, కృష్ణ, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుదారులు తీసుకురావలసిన పత్రాలు

GOVT. OF TELANGANA తెలంగాణ ప్రభుత్వం
Since: 1978
Skill India
GOVT. INDUSTRIAL TRAINING INSTITUTE
MEDCHAL
ITI Industrial Training Institute
ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ
మేడ్చల్.

ఎస్ఎస్‌సి మెమో, ఐటిఐ మెమో,ఆధార్ కార్డు, పాన్ కార్డు, సేవింగ్స్ అకౌంట్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (2), బయోడేటా కాపీలు (2) ఈ అవకాశాన్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని, ఇతర అభ్యర్థులకు కూడా ఈ సమాచారాన్ని తెలియజేయాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ యం. హనుమ నాయక్ సూచించారు.

## మేడ్చల్ జిల్లా పౌర సరఫరాల శాఖ ద్వారా బియ్యం, గోధుమల బహిరంగ వేలం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః జిల్లాలో అక్రమంగా నిల్వచేసి జప్తు చేసిన బియ్యం, గోధుమలను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) కార్యాలయం నిర్ణయం తీసుకుంది.ఫిబ్రవరి 17, 2025 న మధ్యాహ్నం 4:00 గంటలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) కార్యాలయంలో ఈ వేలం నిర్వహించనున్నారు. సుమారు 2040.26 క్వింటాళ్ల బియ్యం, 34.00 క్వింటాళ్ల గోధుమలు వేలంలో ఉంచనున్నారు.
వేలం నిబంధనలు:
ప్రొహిబిషన్ – ఎక్సైజ్ శాఖ అనుమతి పొందిన ధృవీకరణ పత్రాలు ఉన్న బీవరేజెస్ – డిస్టిలరీ సంస్థలే పాల్గొనాలి.వేలంలో పాల్గొనదలచిన సంస్థలు రూ. 50,000/- (యాభై వేల రూపాయలు) డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలెక్టర్ (పౌర సరఫరాలు), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేరుతో చెల్లించాలి.వేలంలో గెలిచిన వారు మొత్తం పైకాన్ని వెంటనే చెల్లించాలి.సరుకు యధాతథంగా అదే ప్రదేశంలో అప్పగించబడును.వేలంలో కొనుగోలు చేసిన వారు 48 గంటల్లో సరుకును స్వాధీనం చేసుకోవాలి.
గమనిక:సరుకుకు తగిన ధర రాకపోతే లేదా ఇతర కారణాల వల్ల వేలం రద్దు చేసే అధికారం కలెక్టర్ (పౌర సరఫరాలు) గారికి ఉంది.ఈ అవకాశాన్ని ఆసక్తిగల బీవరేజెస్ – డిస్టిలరీ సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) కార్యాలయం సూచించింది.

## కీసర నూతన సీఐగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

★ ఉద్దమర్రి సోమన్న శుభాకాంక్షలు




కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః కీసర పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కస్పరాజు శ్రీనివాస్ కు కీసర మండల మాజీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఉద్దమర్రి సోమన్న పుష్పగుచ్ఛం అందించడంతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు భద్రత భరోసా కల్పించడంలో పోలీసు శాఖ శ్రీరామరక్షలా ఉండాలి" అని అభిప్రాయపడ్డారు. తమ వంతుగా ఎల్లవేళలా పోలీసు శాఖకు సహకారం అందిస్తామని ఉద్దమర్రి సోమన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఎస్ అడ్మిన్ ఎస్సై నాగరాజు, ఎస్సైలు శ్రీనివాస్ రెడ్డి, హరి ప్రసాద్, సిహెచ్. నర్సింహ, కృష్ణ, రఘూ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలోనే బీసీలకు న్యాయం

★ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః కాంగ్రెస్ పార్టీ పాలనలోనే బీసీలకు న్యాయం జరిగిందని, ఇచ్చిన మాట మేరకు కుల గణన పూర్తిచేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు నియోజకవర్గ కాంగ్రేస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ ప్రకటన నేపథ్యంలో శామీర్‌పేట్ మండలం అలియాబాద్ చౌరస్తా వద్ద ఉమ్మడి శామీర్‌పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... "కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ పెంపును అంగీకరించకపోయినా, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని" అన్నారు. మిగతా రాజకీయ పార్టీలు కూడా బీసీలకు రిజర్వేషన్ పెంచుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, శామీర్‌పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.యస్. గౌడ్, మూడు చింతలపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, తూముకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీకర్ రెడ్డి, మాజీ సర్పంచులు బత్తుల కిషోర్ యాదవ్, దోసకాయల వెంకటేష్, కంఠం కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటీసీ డప్పు సాయి, వంగా నరసింహారెడ్డి, టీఆర్ రవీందర్ గౌడ్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

★ కాంగ్రెస్ ఎస్టి సెల్ జిల్లా నాయకులు విఠల్ నాయక్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు విఠల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని దీప్లా నాయక్ తండాలో మూడవత్ రవి నాయక్ అనారోగ్యంతో మరణించడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న విఠల్ నాయక్ బాధ్యత కుటుంబాన్ని పరామర్శిస్తూ అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాధ్యత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు బాలు నాయక్, శంకర్, నార్య, రాజు, సంతు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం పై జీవ మిత్ర ఆర్గనైజేషన్ వారు చేస్తున్న కృషి అభినందనీయం

★ పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః ప్లాస్టిక్ నిషేధం పై జీవ మిత్ర ఆర్గనైజేషన్ వారు చేస్తున్న కృషి అభినందనీయమని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. గురువారం జీవ మిత్ర ఆర్గనైజేషన్ సభ్యులు సాయి భారత్ కుమార్ , ఉత్తమ్ కుమార్ లు అతన్ని కలసి జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాసిటిక్ నిషేధం పై అవగాహన కల్పించాలని తెలిపారు. మా బ్యాంక్ తరుపున రుణ సహాయం అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు యువత చేపట్టాలని తాము సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇఓ బక్కరెడ్డి, పాంబండ దేవాలయ చైర్మన్ మైపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కొండయ్య గౌడ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

★ దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆర్. బందయ్య



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ఎన్నో సంవత్సరాలుగా జాతికి పాటుపడి అన్యాయం అవుతుందని గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కి నా జాతి తరపున దోమ మండల తరపున పాదాభివందనం చేస్తున్నాను అనిఎమ్మార్పీఎస్ దోమ మండల అధ్యక్షులు ఆర్. బందయ్య తెలియజేశారు.

## పెంటన్న సామజిక సేవ ఎంతో గొప్పది

★ ఏంఈఓ వెంకట్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కే.సర్పంచ్ రాజిరెడ్డి






దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః విద్యార్థులకు తన స్వంత కర్చులతో మోటివేషన్ తరగతులు నిర్వహించి విద్యార్థులు చదువులో నైపుణ్యం సామజిక బాధ్యత తల్లి దండ్రుల ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగేలా కృషి చేస్తున్న రాకం చర్ల పెంటన్న సేవలు అమోఘం అని దోమ మండలమాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి మండల విద్యాధికారి వెంకట్‌లు ప్రశాంశించారు. గురువారం దోమ మండల కేంద్రం లోని ఎస్ జీ గార్డెన్ లో దాదాపు వెయ్యికి పైగా పలు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్టీలకు జరిగిన మోటివేషన్ క్లాస్ అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్నారు. వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న మోటివేషన్ క్లాస్ లో ఫాకల్టీ ట్రైనర్ సేవక్ కుమార్ తన కున్న అనేక స్కిల్స్ ద్వారా విద్యార్థులకు షార్ట్ టైం మిడ్ టైం లాంగ్ టర్మ్ గోల్స్ చేంజ్ అబిట్స్ చేంజ్ లైఫ్ లో ఎలా సక్సెస్ సాధించాలో వివరించడం ఆనందించదగింది అని కే.రాజిరెడ్డి చెప్పారు.

## సీఎం ఆర్ ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః దోమ మండల పరిధిలోని చెంచు కాలనికి చెందిన పుల్ల అంజయ్య, లక్ష్మమ్మకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో సి ఏం ఆర్ ఎఫ్ చెక్కు అందజేసిన మోత్కూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్ ఆధ్వర్యంలో చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ధానేశ్వర్, కారుకొండ చంద్రకాంత్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎర్ర ఈశ్వరయ్య, అడ్వకేట్ ఇంద్రసేన్, రాఘవేందర్ లు పాల్గొన్నారు.

## మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్ అండ్ ఉద్యోగ అవకాశాలు

★ ఫిబ్రవరి 10న మేళా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా (పిఎంఎన్ఎఎం) ద్వారా ఫిబ్రవరి 10, 2025 న మేడ్చల్ జిల్లా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) ప్రాంగణంలో అప్రెంటిస్ – ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు.ఈ మేళాలో మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలోని 30 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. ష్నైడర్ ఎలక్ట్రిక్, రాణే ఇంజిన్ వాల్వ్స్, ఫెనెస్టా, మేఘ ఇంజనీరింగ్, మేధా ఇంజనీరింగ్, రాక్‌వెల్, మహీంద్రా వంటి ప్రముఖ సంస్థలు అప్రెంటిస్ నియామకాలు చేపట్టనున్నాయి.అన్ని ట్రేడ్లలో దాదాపు 800 పైగా ఖాళీలు అందుబాటులో ఉంటాయి. ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో ఈ మేళా నిర్వహించనున్నారు.

## నాగారం మున్సిపాలిటీ పాలక మండలి పదవీకాల ముగింపు

### మాజీ ప్రజా ప్రతినిధులకు ఘన సత్కారం



కీసర మేజర్, న్యూస్ (ఫిబ్రవరి 06): నాగారం మున్సిపాలిటీ పాలక మండలి 5 సంవత్సరాల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక 9వ వార్డ్‌లోని ఎస్‌వీ నగర్ రోడ్ నెంబర్ – 7 లో ఉన్న శ్రీ సాయి అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానికులు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి లని ఘనంగా సత్కరించారు. అలాగే, వివిధ వార్డుల కౌన్సిలర్లు మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, కౌకుట్ల మమత కృష్ణా రెడ్డి, గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్, అన్నంరాజు సుమిత్ర సురేష్, బీజ్జా శ్రీనివాస్ గౌడ్ లను కూడా కాలనీ వాసులు సన్మానించి, వారి ప్రజాసేవను కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ, పదవులకు మాత్రమే వీడ్కోలు, కానీ ప్రజా సేవకు ఎల్లప్పుడూ ముందుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజలా నర్సింహా గౌడ్, కొత్త గోపాల్ రెడ్డి, సత్యం రాజు, చెండి శ్రీనివాస్, కేసిఎస్ రెడ్డి, మోడల నర్సింహా, యాకయ్య, చంద్రయ్య, నర్సింహా, రామ్ సుధాకర్, లక్ష్మణ్, శ్రీరాములు, జ్ఞానేశ్వరీ, రాజ్యలక్ష్మి, సతీష్ రెడ్డి, వీరయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాములు నాయక్ మృతి పార్టీకి తీరని లోటు

### ★ సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు రమావత్ రాములు నాయక్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. గురువారం అనారోగ్యంతో మృతి చెందిన రాములు నాయక్ మృతదేహంపై పార్టీ పార్టీ జెండాను కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పార్టీ ఎదుగుదలకు చేసిన కృషిని, సేవను గుర్తుచేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ స్వామి, గ్రామశాఖ కార్యదర్శి పాండు, రైతు సంఘం మండల నాయకులు వెంకటేష్, జర్నలిస్టు జెనిగె పాండు, డివైఎఫ్ఐ నాయకులు ప్రహ్లాద్, కృష్ణ, గ్రామస్థులు జంగయ్య, సుధాకర్, రవి, పరమేష్, హన్మంత్, జంగయ్య, శంకర్, పాండు, లచ్చు, భిక్షపతి, నరేష్, శ్రీకాంత్, రమేష్, రవి తదితరులు ఉన్నారు.

## గ్రామంలో త్వరితగతిన సమస్యల పరిష్కారానికి అధికారుల కృషి

### ★కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 06): గ్రామంలో సమస్యలను వెంటనే పరిష్కరానికి కృషి చేసినందుకు అధికారులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని నేదునూరు గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం మన్యగూడలో కరెంట్ సమస్యతో మంచినీటికి ఇబ్బంది ఏర్పడడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌రెడ్డికి వివ రించగా వెంటనే ఆయన స్పందించి 24 గంటల్లోనే గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్, లైన్‌మెన్ నర్సింహ, సిబ్బందితో సహకారంతో విద్యుత్ సమస్యను పరిష్కరించి మంచినీటి ఇబ్బందులు తీర్చిన అధికారులకు గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేష్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, నారని యాదయ్య, ఎ.యాదయ్య, కె.నర్సింహ, దశరథ గౌడ్, ఎ.రాములు, మంగలి రాజు, అయుబ్‌బేగ్, చంద్రమౌళి, బుడ్డయ్య, భిక్షపతి, యాదయ్యలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలానికి మంచిరోజులొచ్చాయి

- మండల వ్యాప్తంగా రూ. **16**కోట్ల **10**లక్షలతో చేపట్టే, పూర్తిచేసిన వివిధ అభివృద్ధి పనులకు ఈనెల **10**న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ముఖ్య అతిథులుగా హాజరవుతున్న మంత్రి సీతక్క, ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డిలు
- వివరాలు వెల్లడించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదలు, ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలో మారుమూల ప్రాంతమైన మాడ్గుల మండలాభివృద్ధికి గత పాలకులు అరకొర చర్యలు చేపట్టగా ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మంచిరోజులొచ్చినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13నెలల్లోనే మాడ్గుల మండలాభివృద్ధికి ప్రభుత్వం కోట్ల రూపాయలను కేటాయించడంలో ముఖ్యమంత్రి తో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపుతున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు గురువారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల వ్యాప్తంగా 16కోట్ల 10 లక్షల రూపాయల నిధులతో పూర్తిచేసిన, చేపట్టే అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి అనుసూయ (సీతక్క), నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి ఉదయం 9-30గంటలకు అందుగులలో డిఎమ్ఎఫ్ నిధులు 10లక్షల రూపాయలతో చేపట్టే సిసిరోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి వారు శంఖుస్థాపన చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఎస్‌డిఎఫ్ నిధులు 10లక్షల రూపాయలతో చేపట్టే సిసిరోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి, సిఆర్‌ఆర్ నిధులు 10లక్షలతో చేపట్టే సిసిరోడ్డుకు, 2కోట్ల రూపాయల నిధులతో అందుగుల నుండి బొర్రగుండు వరకు బిటిరోడ్డు ప్రత్యేక మరమ్మత్తు, ఆధునీకరణ పనులకు, అదేవిధంగా ఒక కోటి 80 లక్షల రూపాయలతో అందుగుల నుండి పల్లెతాండ బిటిరోడ్డు మరమ్మత్తు పనులకు అందుగుల గ్రామపంచాయతిలో మొత్తంగా 4కోట్ల 10లక్షల రూపాయల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క చేతులమీదుగా శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం ఇర్విన్ గ్రామపంచాయతిలో 3కోట్ల 35లక్షల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు శంఖుస్థాపనగావిస్తారని, ఈ సందర్భంగా డిఎమ్ఎఫ్ నిధులు 15లక్షల రూపాయలతో చేపట్టే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, సిఆర్‌ఆర్ నిధులు 20లక్షలతో చేపట్టే సిసిరోడ్ల నిర్మాణానికి, అదేవిధంగా 3కోట్ల రూపాయలతో ఇర్విన్ నుండి కుర్మేడ్ శివారు వరకు చేపట్టే బిటిరోడ్డు మరమ్మత్తు పనులకు మంత్రి చేతులమీదుగా శంఖుస్థాపనగావిస్తారని వివరించారు. అదేవిధంగా మాడ్గుల మండల కేంద్రంలో 7కోట్ల 50లక్షల రూపాయల నిధులతో చేపట్టే అండర్‌డ్రైనేజీ నిర్మాణ పనులు, సిసిరోడ్ల నిర్మాణానికి మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు భూమిపూజ చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటలకు కొల్కులపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు- మనబడి లో భాగంగా 30లక్షల రూపాయలతో నిర్మించిన రెండు అధనపు గదులకు, 18లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డైనింగ్ హాల్ (భోజనశాల) కు మంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బికెఆర్ వివరించారు. అదేవిధంగా 10లక్షల రూపాయలతో నిర్మించిన బాలురు, బాలికలకు మూత్రశాలలు, 15లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీగోడ, గేటు నిర్మాణంతో పాటు వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో 20లక్షల రూపాయలతో నిర్మించిన లైబ్రరీ హాల్‌కు , దాతల సహకారంతో ఒక లక్షా యాబది వేల రూపాయలతో నిర్మించిన వంటశాల (కిచెన్ షెడ్డు)కు మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేస్తారని బి.కె.ఆర్ వెల్లడించారు. అదేవిధంగా కొల్కులపల్లి ఎస్సీ కాలనీలో సిఆర్‌ఆర్ నిధులు 20లక్షల రూపాయలతో చేపట్టే సిసిరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు వారు శంఖుస్థాపనగావిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు. ఈనెల 10న మాడ్గుల మండల పరిధిలోని అందుగులలో మొత్తంగా 4 కోట్ల 10లక్షల నిధులతో, ఇర్విన్‌లో 3కోట్ల 35లక్షల రూపాయల నిధులతో, మాడ్గులలో 7కోట్ల 50లక్షల నిధులతో, కొల్కులపల్లిలో కోటి 15లక్షల రూపాయల నిధులతో చేపట్టే, పూర్తిచేసిన అభివృద్ధి పనులకు మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేల చేతులమీదుగా శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని, ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలతో పాటు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులంతా హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు.

# ఏసీబీడీ వర్గీకరణలో మాలలకు అన్యాయం

### మాలమహానాడు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 06): ఎస్సీ వర్గీకరణలో మాలలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని మాలమహానాడు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...341 ఆర్టికల్ ను సవరించకుండా దొడ్డిదారిన కేంద్ర ప్రభుత్వంతో తొత్తులుగా మారి సుప్రీంకోర్టుతో తీర్పు ఇప్పించి రాష్ట్రాల విభజన చేసే అధికారం కల్పించడం సిగ్గుచేటన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎంతమంది జనాభ ఉన్నారని ఆలోచించాలని, ఇది దేశసమస్య అయిన వర్గీకరణను రాష్ట్రాలకు అప్పగించారని, రేపు జిల్లాలను కూడా అప్పగించరని నమ్మకం ఏమిటనీ ఇదేనా రాజ్యాంగ వ్యవస్థ అని ప్రశ్నించారు. 2004 సంవత్సరంలో వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని కొట్టేసిన సుప్రీంకోర్టు 2024లో ఆగస్టు 1న రాష్ట్రాలకు అధికారం ఎలా కల్పించారన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్న కేవలం 19 లక్షలు ఉన్నారని గుర్తించడం సరియైనది కాదన్నారు. కులగణన తప్పుల తడకగా ఉందని, రాజ్యాంగ సవరణ చేయకుండా ఎలా అవకాశం ఉంటుందని మాలమహానాడు మండి పడ్డారు. కార్యక్రమంలో గుయ్యని సామయ్య, గాదే యాదగిరి, యాలాల శ్రీనివాస్, పెరుమల్ల శేఖర్, గాదే కుమార్, కొలుకుల పాండు, పర్కిటి యాదగిరి, వేముల గణేష్, అంబాల రవి, భర్తికి రాజు, గడ్డం రమేష్, దయాకర్, పాశం శ్రీనివాస్ సెంగెం యాదయ్య, వీరస్వామి, కె.రాములు, భరత్ పి,రవీందర్, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల లబ్దిదారులు నిరసన



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 06): ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చి స్థలాలు చూపించ కపో వడంతో లబ్ది దారులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఆర్డీవో కార్యాల యంలో ఆవరణలో సీపీఎం మండల కార్యదర్శి ఆధ్వ ర్యంలో నాలుగు గంటలపాటు బైఠా యించారు. దీనితో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తాహసీల్దార్ గోపాల్ సందర్శించి త్వరలో లబ్దిదారులకు స్థలాలు చూపిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అంకగళ్ల కుమార్, శ్రీనివాస్, శ్రీశైలం, అంజయ్య, సిద్దు, చరణ్,చంచల, అరుణ, ఇందిర్మ, జంగమ్మ, ప్రమీల, రాణి, అలివేలు, శోభ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ నిరుగ్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించారు

### ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 06): ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుగ్యోగులను చేస్తున్న మోసానికి, బడ్జెట్‌లో తెలంగాణపై ప్రధాని మోదీ సర్కార్ వివక్షకు నిరసనగా యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ భవన్ వద్ద నిర్వహించిన ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమానికి ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ హాజరయ్యారు. నిరుద్యోగులను ఉద్యోగాల పేరిట ప్రధాని మోదీ మభ్యపెట్టి మోసం చేశారని, బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని వినోద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

